క్లుప్తంగా

సమాచారం ఇవ్వని అధికారిపై చర్య తీసుకోవాలి



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న గిరిబాబు

దురాజ్‌పల్లి : సమాచార హక్కు చట్టం కింద అడిగిన వివరాలను మూడు నెలలుగా ఇవ్వకుండా తప్పు దోవ పట్టిస్తున్న జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్, సిబ్బంది సాయిబాబాపై అధికార దుర్వినియోగం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామానికి చెందిన బొర్ర గిరిబాబు కోరారు. సోమవారం ఆయన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందించారు.

ఆస్పత్రిలో అన్నదానం



అన్నదానం చేస్తున్న గుంటకండ్ల చంద్రారెడ్డి

సూర్యాపేట : సూర్యాపేట శాసన సభ్యుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక ఏరియా ఆస్పత్రిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులు, వారి సహాయకులకు జగదీశ్‌రెడ్డి తండ్రి చంద్రారెడ్డి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తోటి వారికి సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి ఎక్కడా లభించదన్నారు. అన్నదానం చేయడానికి తనకు సహకరించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు, మెడికల్ కాలేజీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

చివ్వెంల : వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలో న్యాయవాదులపై జరిగిన దాడులను నిరసిస్తూ సోమవారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. న్యాయవాదుల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి సీనపల్లి సోమేశ్వర్, సీనియర్ న్యాయవాదులు జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, బత్తిని వెంకటేశ్వర్లు, టేకులపల్లి శ్రీనివాస్‌రావు, వీవీ రావు, మారపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కృపాకర్



కృపాకర్

సూర్యాపేట : 2023 – 24 సంవత్సరానికి గానూ ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కమిటీని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం క్షేత్రం వద్ద సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా గండూరి కృపాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూదన్, శింగిరికొండ ప్రదీప్ కుమార్, ఎండీ షఫీ, ప్రధాన కార్యదర్శిగా యలగందుల సుదర్శన్, సహాయ కార్యదర్శిగా దూలం నగేష్, సంయుక్త కార్యదర్శులుగా బొమ్మగాని సైదులు, తేలుకుంట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అనంతుల రాజేశ్వర్, పీఆర్వోలుగా పాపని యాదగిరి ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్లుగా మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగా వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్ వ్యవహరించారు. ఎన్నికైన వారికి సూర్యాపేట జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

మోతె : మండలంలోని నామవరం గ్రామంలో సోమవారం పేయింటర్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గండమళ్ల రాంబాబు (నామవరం), ఉపాధ్యక్షుడిగా గంట లక్ష్మణ్(విభళాపురం), ప్రధాన కార్యదర్శిగా వాస లక్ష్మయ్య (నామవరం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన తోటి పేయింటర్స్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బాదె వంశీ, రాయి శ్రీనివాస్, గోపి ఉపేందర్, వాస వెంకటేష్, నిమ్మ మధు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

నడిగూడెం : సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఇటీవల మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు పొందిన మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్.రజినిని సోమవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి, పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి శ్రీను, వైస్‌ప్రిన్సిపాల్ ఎ.రవికృష్ణ, ఉపాధ్యాయులు రేణుక, ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా యాసంగి పనులు

- వరివైపే రైతుల మొగ్గు
- నాగారం మండలంలో 18 ఎకరాల్లో సాగు అంచనా
- ఎస్సారెస్పీ నీటిపైనే ఆశలు



నాగారంలో నాట్లు వేస్తున్న మహిళలు



నాగారంలో పొలం దున్నుతున్న రైతు

నాగారం : మండలంలో యాసంగి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే రైతులు నారుపోసుకొని, పొలాలను దున్ని, నాట్లు వేసే పనిలో బిజీగా మారారు. మండలంలో గత వానాకాలం సీజన్‌లో రైతులు 17వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో 18వేల ఎకరాల్లో వరిపంటను సాగుచేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో వరినాట్లతో పాటు, డ్రమ్‌సీడ్ పనులు ఊపందుకున్నాయి. వ్యవసాయబావుల వద్ద ముందస్తుగా వరినార్లు పోసిన రైతులు ప్రస్తుతం నాట్లు వేసే పనిలో బిజీగా ఉన్నారు.

డ్రమ్‌సీడర్‌కే రైతుల మొగ్గు..

కూలీల కొరతను అధిగమించడం, నాట్ల ఖర్చును తగ్గించుకోవడానికి ప్రస్తుత యాసంగిలో రైతులు నాట్లను వదిలి డ్రమ్‌సీడర్ పద్ధతికి అధికంగా మొగ్గు చూపుతున్నారు. గత మూడేళ్లుగా డ్రమ్‌సీడర్ విధానంతో సాగు చేసిన పంట పొలాలు మంచి దిగుబడిని అందిస్తుండటంతో రైతులు ఈ పద్ధతులను అనుసరిస్తున్నారు. ఎక్కడో కొద్ది మంది రైతులు మాత్రమే నాట్లు వేస్తున్నారు. డ్రమ్‌సీడ్ పద్ధతితో ఎకరాకు దాదాపు రూ.4వేల నుంచి రూ.5వేల వరకు ఖర్చులు తగ్గుతున్నాయి. అంతే కాకుండా డ్రమ్‌సీడర్ విధానంలో విత్తనం ఒక దానితో ఒకటి కలవకుండా దూరంగా పడటంతో వేర్లు బలంగా ఉండి పంట దిగుబడి పెరుగుతుంది. 15 నుంచి 20 రోజుల ముందే పంట చేతికొస్తుండటం, కూలీల ఖర్చు తగ్గుతుండటంతో రైతులు ఈ పద్ధతికే ఆసక్తి చూపుతున్నారు.

వారబందీ విధానంతో ఆందోళన..

మండలంలో ప్రస్తుతం యాసంగి సీజన్‌లో రైతులు 18వేల ఎకరాల్లో వరిపంటను సాగుచేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసింది. కానీ వారబందీ పద్ధతి పెట్టడంతో పంటల సాగుకు పూర్తిస్థాయిలో నీరందడం లేదు. ఇప్పటికైనా అధికారులు వారబందీ విధానం తొలగించి పూర్తిస్థాయిలో గోదావరి జలాలు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

తగిన జాగ్రత్తలు పాటించాలి



యాసంగిలో వరిసాగు చేసే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి. దుక్కిలో జింక్ వేయాలి. జింక్ వేయడం ద్వారా మొక్క గిడసబారకుండా ఉంటుంది. అలాగే నారు వేసుకున్న రైతులు నాటు వేయడానికి వారం రోజుల ముందు నారుమడిలో గుళికలు చల్లుకోవాలి. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి పంటసాగు చేస్తే పంట దిగుబడి అధికంగా వస్తుంది.

– పెందోట గణేష్, ఏఓ, నాగారం

సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ గుండగాని కవిత

తుంగతుర్తి : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్‌ను సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీడీఓ భీమ్‌సింగ్, డీటీ పుష్ప, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు మంజూరు చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా దారి మళ్లించడం తగదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. టీపీసీసీ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టగా కేంద్రం నిధులు మంజూరు చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లకు తెలియకుండా అక్రమంగా డ్రా చేసుకోవడం శోచనీయమన్నారు. కేంద్రం నిధులను వెంటనే తిరిగి సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చెరుకు విజయ్ కుమార్, కేసాని రాహుల్, గైగుళ్ల శ్రీధర్, చిక్కుల సాయికుమార్, వంశీ, శ్రీను, సంతు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిరుమలగిరిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

తిరుమలగిరి : తిరుమలగిరిలోని విశ్వ భారతి పాఠశాలలో 1997–98 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.అశోక్‌రెడ్డి, యాదగిరి, కరీమ్, శర్మ, రామ్మోహన్, సోమయ్య, సుభాషిని, విద్యార్థులు శోభారాణి, విజయ, శిరీష, జ్యోతి, యాదగిరి, రామకృష్ణ, మహేందర్, సైదులు, వేణు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహన

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

రాజన్న రాజ్యం రావాలి

సూర్యాపేట : తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యం రావాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని వైఎస్సార్‌టీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రాజన్న రాజ్యం కోసం నిరంతరం కృషి చేస్తున్న షర్మిలమ్మకు ప్రజలు మద్దతుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మఠంపల్లి మండల అధ్యక్షుడు బలుసుపాటి రవి, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



దురాజ్‌పల్లి : కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ సలిగంటి సరిత



తిరుమలగిరి : కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చెరుకు లక్ష్మి, వాణిశ్రీకాంత్‌రాజ్

దురాజ్‌పల్లి : సూర్యాపేట పట్టణంలోని 16వ వార్డులో లయన్స్ క్లబ్ స్ఫూర్తి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేంద్ర సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షురాలు తన్నీరు ప్రమీల, కార్యదర్శి చంద్రిక, డీసీ మెంబర్ కోన అండాలు, సభ్యులు మాధురి, ట్రైనర్ కల్పన, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సరిగంటి వీరేంద్ర, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్, హంసా ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి కోరారు. సోమవారం తిరుమలగిరిలో మార్క్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడాల సర్పంచ్ బెడిదె కరుణాకర్, విప్లవకుమార్, లక్ష్మయ్య, మార్పు సొసైటీ సభ్యులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



తిరుమలగిరిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



తుంగతుర్తిలో క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న రిటైర్డు ఉద్యోగులు



నూతనకల్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు

తిరుమలగిరి : పీఆర్‌టీయూ 2023–24 క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సోమవారం తిరుమలగిరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సీహెచ్.రామలింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, కృష్ణమాచారి, లక్ష్మణ్‌రావు, ఆలకుంట్ల రాములు, కసిరెడ్డి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్‌తోనే సమస్యల పరిష్కారం

నూతనకల్ : విద్యా, ఉపాధ్యాయ, ఉద్యోగ రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ టీఎస్‌తోనే సాధ్యమవుతుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఇరుగు సోమయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాములు నాయక్, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి నాగయ్య, మహేశ్వరం వెంకటయ్య, మల్లు ఉపేందర్‌రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగులకు డీఏ విడుదల చేయాలి

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డు ఉద్యోగులకు డీఏ విడుదల చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రిటైర్డు ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, రాజేశ్వర్‌రావు, మల్లయ్య, పురుషోత్తం, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌రావు, సోమయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక దందా

- దర్జాగా తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు



తాళ్లసింగారంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక

నూతనకల్ : మండల పరిధిలోని పాలేరు వాగు అక్రమ ఇసుక వ్యాపారులకు కాసులు కురిపిస్తుంది. తోడుకున్నోళ్లకు తోడుకున్నంత రీతిలో జేసీబీ సహాయంతో ప్రజాప్రతినిధులు తవ్వకాలు చేపట్టి మైదాన ప్రాంతాల్లో డంపింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయం తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామ శివారులో పాలేరు వాగు నుంచి గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి తనకున్న జేసీబీతో రాత్రిపూట ఇసుక తవ్వకాలు చేపట్టి మైదాన ప్రాంతాల్లో భారీగా డంపు చేశారు. ఆ ఇసుకను పగటి పూట ట్రాక్టర్లలో తరలిస్తున్నాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నాడని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని రైతులు, గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ విషయమై తహసీల్దార్ ఎండీ. జమీరుద్దీన్‌ను వివరణ కోరగా ఇసుక తవ్వకాలపై తమకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. వాస్తవాలను పరిశీలించి ఇసుక డంపులను సీజ్ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

అర్వపల్లి : ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయించడం అప్రజాస్వామికమని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. సోమవారం ఆయనను జాజిరెడ్డిగూడెంలో అర్వపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడారు. ఎస్‌ఐ, కానిస్టేబుళ్ల అర్హత పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగాయని విమర్శించారు. వీటిపై పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారని చెప్పారు. అక్రమ అరెస్టులను మానుకొని ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఫాతిమా షేక్ జయంతి

తుంగతుర్తి : భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ జయంతిని సోమవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉమారాణి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు సిరాజ్‌మున్నీసాను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, ముజీబ్, నసీరోద్దీన్, బాలసాహెబ్, జాన్, శ్రీనివాస్, అశ్వక్, అక్రమ్, ఖమ్రూద్దీన్, సుదర్శన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యం



అర్వపల్లి దేవాలయంలో పూజలు చేస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు

అర్వపల్లి : పేదలకు సేవే లక్ష్యంగా ఆరాధ్య ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజు అన్నారు. సోమవారం అర్వపల్లిలో ఎల్ఐసీ వారి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం అయ్యప్పస్వాములకు కానుకలు, పేదలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ బైరబోయిన సైదులు, నర్సింగ వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల లక్ష్మణ్, గజ్జి శంకర్, మీసాల మహేష్, అంకిరెడ్డి శ్రీను, అంజి, అజయ్, సైదులు, బింగి శ్రీకాంత్, లింగస్వామి, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి సహకరిస్తాం

అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహకరిస్తామని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజు అన్నారు. సోమవారం స్థానిక దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఫత్తేపురం విజయ్‌కుమార్, దేవాలయ మాజీ చైర్మన్ బైరబోయిన సైదులు, నర్సింగ వెంకటేశ్వర్లు, అంకిరెడ్డి శ్రీను, అంజి, అజయ్, సైదులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



భానుపురి : వేడుకలకు హాజరైన భక్తులు



తుంగతుర్తిలోని రామాలయంలో..

భానుపురి : జిల్లాకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా చిన్నపిల్లలు గోపిక, శ్రీకృష్ణులుగా వేషధారణలతో అలరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు శ్రీకృష్ణ బాల చేష్టలను, భాగవత వైభవాన్ని భక్తులకు ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి, అర్చకులు శ్రీహరి ఆచార్యులు, సంకర్షణ ఆచార్యులు, ఫణి కుమార్ ఆచార్యులు, హరిచరణ్ ఆచార్యులు, విష్ణువర్ధనాచార్యులు, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మాధవరావు, కరుణాసాగర్ రెడ్డి, దంతాల నాగరాజు, శ్రీనివాస్, శేఖర్, రమేష్, వూర గాయత్రి, మంజుల, అరుణమ్మ, జ్ఞానకుమారి, మాధవి, సుమాల, కవిత, ఆండాళ్ గోష్టి వికాస తరంగిణి భక్త బృందం పాల్గొన్నారు.

తుంగతుర్తి : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాలూరి రామాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల ఇరుముడి మహోత్సవం

అర్వపల్లి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు సోమవారం స్థానిక శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఇరుముడుల మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలధారులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు కట్టుకొని ఊరేగింపుగా శబరికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో గురుస్వామి జెర్రిపోతుల లక్ష్మణ్‌గౌడ్, గజ్జి శంకర్, జమీందర్, ఆకారపు నాగరాజు, మీసాల మహేష్, అరిగె నాగరాజు, మల్లేష్, రంజిత్‌కుమార్, శేఖర్, శివ, అంజి, సోమయ్య, మాలధారులు పాల్గొన్నారు.

గౌడ హక్కుల సాధనకు కృషిచేయాలి



తుంగతుర్తిలో అశోక్‌గౌడ్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

నూతనకల్ : గౌడ హక్కుల సాధనకు గౌడ ప్రజాప్రతినిధులు కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ అన్నారు. సోమవారం చిల్పకుంట్లలో నిర్వహించిన గౌడ సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. అనంతరం గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పులుసు లింగమల్లయ్య గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చవగాని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తండు మహేష్‌గౌడ్, గునగంటి శ్రీనివాస్, సున్నపు జలేందర్, తొట్ల ఎల్లయ్య, పులుసు రవి, ఎలమంటి సత్తెయ్య, అనంతుల రవి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా అశోక్‌గౌడ్

తుంగతుర్తి : తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా తొన్కునూరి అశోక్‌గౌడ్, మండల అధ్యక్షుడిగా గుండగాని దుర్గయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ వారికి నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిక్కి బుచ్చయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, జలేందర్‌గౌడ్, మహేష్‌గౌడ్, వెంకన్న, యాదగిరి, ప్రవీణ్, శ్రీహరి పాల్గొన్నారు.

మద్దిరాల మండల అధ్యక్షుడిగా మల్లయ్యగౌడ్

మద్దిరాల : గౌడ జన హక్కుల పోరాట సమితి మండల కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చామకూరి మల్లయ్యగౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుచ్చయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, జలందర్, మహేష్, శ్రీనివాస్, వర్దెల్లి వెంకన్న, కృష్ణ, దండెంపల్లి ఉమేష్, కోటేష్, కరుణ పాల్గొన్నారు.

నోముల నర్సింహయ్య సేవలు మరువలేనివి



పండ్లు పంపిణీ చేస్తున్న రామ్మూర్తియాదవ్

సూర్యాపేట : మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య సేవలు మరువలేమని డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. నోముల నర్సింహయ్య జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని గాయత్రీ నర్సింగ్ హోమ్‌లో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బధిరుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఊర గాయత్రి, గాయం శ్రీదేవి, నరేష్, మహేష్, నిరంజన్, లింగన్న, రాజేష్, మల్లేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు



చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న హెచ్ఎం శివయ్య

మద్దిరాల : మండలస్థాయి ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్‌లో మండల పరిధిలోని చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు అజయ్, శిరీష, జగన్, తేజశ్రీలు ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో వారిని హెచ్ఎం శివయ్య, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. వారికి ప్రశంసాపత్రాలు, ఇంగ్లిష్ డిక్షనరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, హశ్చన్, ఉపేందర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, సాల్మన్, యాకయ్య, అవిలయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గండూరి ప్రకాష్ జన్మదిన వేడుకలను సోమవారం సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ కపుల్స్ క్లబ్ ఆర్‌సీ లయన్స్ క్లబ్ ట్రెజరర్ రాచకొండ శ్రీనివాస్, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ బెలిదె శ్రీనివాస్, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్, వాసవీ క్లబ్ ఐపీసీ బిక్కుమళ్ల కృష్ణ, ఆర్‌సీ కలకోట లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముప్పారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న అభిమానులు